కథ

# అర్ధ మొగుడు

పి.వి.డి.ఎస్ ప్రకాష్

"అబ్బ... ఒకటే ఉక్కగా ఉందండి. ఇప్పుడొద్దు. ప్లీజ్! మరోసారి" – వసుధ.

"నేను కూడా ప్లీజే! ఈ ఒక్కసారి ఏమనుకోకేం..." – శ్రీధర్.

అర్ధరాత్రి వేళ.

హఠాత్తుగా మెలకువొచ్చి తన పక్కనే ఆదమరిచి నిద్రపోతున్న అర్ధనారీశ్వరిని చూసి ముచ్చటేసి 'అది కావాలనిపించి...' అభ్యర్థించిన శ్రీధర్‌కి, వసుధ నుంచి లభించిన స్పందనది.

'కూన గండ్రైందన్న చందం' అనుకున్నాడతను విసుగ్గా.

ఆరు నెలల క్రితం –

పెళ్లయిన కొత్తలో తొలి శోభనం రోజున ఇంకా పూర్తిగా విచ్చుకోని సిగ్గుల మొగ్గే.

కళ్లెత్తి చూసేందుకు, పన్నెత్తి పలకరించేందుకు మోమాటం. పది మాటలు మాటాడితే గాని వదలని మౌనం. ఎప్పుడు భుజమ్మీద చేయివేసినా వేనవేల పులకరింతలతో స్వాగతం. అనుక్షణం అందుబాటులో అందాలను వడ్డించే వైనం. కనుసైగ చేస్తే చాలు కౌగిట్లో వచ్చి వాలేది. అపర రతీదేవిలా వస్త్ర సన్యాసం చేసి మరీ అలరించేది. మనసారా ముద్దు ముచ్చట్లు తీర్చేది. ఉదయం చుంబనసేవనంతో ఆరంభమైన మన్మథ పూజ మధ్యాహ్నం కౌగిలి భోజనంతో మలుపు తిరిగి సాయం సమయంలో పుష్ప నివేదనంతో పరిమళాల, పరవశాల్లో తేలియాడి అర్ధ రాత్రివేళ 'మహా నైవేద్యం'తో ముగిసేది.

'ఇప్పుడో–చిరాకులు, పరాకులతో సరసం కాస్తా విరసంగా మారుతోంది. అడపాదడపా ఆమెని ముగ్గులోకి దింపలేక నీరసమొస్తోంది' శ్రీధర్ మనసులో కించిత్ బాధ.

"భార్యాభర్తలంటే చెరో సగమన్నారే. ఇచ్చి పుచ్చుకోవడంలోనే కదా హాయి. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు. అలాగే, ఇద్దరూ ఒక్కటైతేనే మురిపాలు, ముచ్చట్లు. ఆమె సహకారం లేకుండా ఒక్కడుగా తానేం సుఖపడలేడు కదా! అర్థం చేసుకోదేం ఈ అర్ధాంగి. ఒక్క తనేనా కోరికలతో మగ్గిపోతున్నది. ఆమెకేం లేదా? అసలు పెళ్లయి ఎన్నాళ్లయిందని? ఆరు నెలల్లోనే మొహం మొత్తేసిందా?"

'ఉస్సూ'రని నిట్టూర్చాడు శ్రీధర్.

పట్టువదలని విక్రమార్కుడిలా మళ్లీ కొద్ది క్షణాల విరామం తర్వాత మలి ప్రయత్నం ప్రారంభించాడు శ్రీధర్.

"నా బంగారువి కదూ. కాసేపు ఓర్చుకోవే. నేనస్సలు తాళలేకున్నాను. తాళికట్టిన భార్యవి.... నువ్వే కాదంటే నాకెవరు దిక్కు" ఆమె చుబుకం పట్టుకుని మరీ బుజ్జగిస్తున్నాడు శ్రీధర్. అపుడా క్షణంలో అతనికి 'దాసుని తప్పులు దండంతో సరి...' అన్న సాక్షాత్తూ శ్రీకృష్ణ భగవానుడే స్ఫూర్తినిచ్చాడంటే అతిశయోక్తి కాదేమో?

ఆమె స్పర్శ తగిలి శ్రీధర్ శరీరం సలసలా కాగుతోంది. 'ఇప్పుడావేడి చల్లార్చుకునే 'చలివేంద్రం' వసుధే. పేరులోనే కాదు... ప్రేమలోనూ సుధే. బతిమాలో, బామాలో ఈ భామని బుట్టలో వేసుకోవాలి. ముఖంలో ముఖం పెట్టి, కళ్లలో కళ్లు కలిపి, ముద్దు ముచ్చట్లలో తేలియాడాలి. ఆమె పెదవుల ముంగిట్లో తన ఎంగిలితో కల్లాపి చల్లి, చామంతి చెక్కిలిపై చెరిగిపోని ముగ్గులు వేయాలి' ఎన్నో కలలు కంటున్న అతను ఒక్క ఉదుటున తుపానులా చెలరేగి ఆమెని బిగియారా కౌగిలించుకుని ఉక్కిరిబిక్కిరి చేసాడు. గాలికూడా చొరరాని ఆ గాఢాలింగనంలో బందీ అయి, ఒకింత ఇబ్బంది పడిన వసుధ చొరవతీసుకుని అతడి నుంచి విడివడింది. ఆ సమయంలో శ్రీధర్ చూసిన బేలచూపు ఆమె దృష్టిని దాటిపోలేదు.

"ఎలా చెప్పాలి మీకు... జోరుగా ఫాన్ రెక్కలు తిరుగుతున్నా వచ్చే వేడిగాలితో ఓ పక్క అలమటించి పోతుంటే ఇప్పుడది కావాలంటే ఎలాగండీ?" చిన్నగా కసురుకుంది వసుధ.

"చూడండి... చెమట ఎలా పట్టేస్తుందో? ఓ పక్క తడిసి ముద్దయి ప్రాణం పోతోందే? సలసల కాగుతున్న వేసవి వేడిమిలో ఆ కోరికలేమిటండీ? అసలే ఓ శరీరానికి మరో శరీరం తాకుతుంటేనే కంపరమొచ్చి చికాగ్గా ఉందిరా మొగుడా... అంటే వినకపోతే ఎలాగ?" అసహనం గొంతులో ధ్వనిస్తుంటే ... 'ఇప్పుడు కాదన్న'ట్లు జగమొండిలా జగడమేసుకుంది వసుధ.

చిన్నబుచ్చుకున్నాడు శ్రీధర్. అతడిలోనూ వేడి తారాస్థాయికి చేరుకుంది. ఆ సమయంలో ఆ వేడిని చల్లార్చే శీతల వైద్యం శ్రీమతే. 'రా.. రమ్మని ఎంతలా బతిమాలుతున్నా మొండికేస్తోంది. ఏం చేయాలి? ఎక్కడికి పోవాలి?' లోలోన అనుకుంటున్నాడు.

నీలి రంగు వెలుతుర్లో మసగ్గా కనిపిస్తున్న భర్తని చూస్తూ అతని మనసులోని భావాలను కనిపెట్టినట్లుగా వసుధ అంది –

"ఇప్పుడు... ఈ క్షణంలో అదే కావాలనుకుంటే.... ఎక్కడికైనా పొండి... నాకేం అభ్యం


Story



తరం లేదు..'' అనేసింది.

తీరా అనేసాక ఆమెకు అమ్మమ్మ గుర్తొచ్చింది.

దాంతో ఉన్న పాటున పక్కమీంచి లేచి పెద్దలైటు వేసి అతని పక్కగా కూర్చుని – ''అయ్యో! ఎంత మాటనేసాను. నా కాపురంలో నేనే నిప్పులు పోసుకుంటున్నానన్న మాట. అమ్మమ్మా! ఎక్కడున్నావే? ఏం చేయనిప్పుడు? ఈ ఉక్కబోతలో ఆయనగారు పక్కకి రమ్మంటున్నారు...



వెళ్లనా?'' అడిగింది. గోడమీద వేలాడుతున్న ఫోటో నుంచి బోసి నవ్వులు చిందిస్తున్న అమ్మమ్మని చూస్తూ. మళ్లీ తనే ''అంపకాల వేళ మా అమ్మమ్మ చెప్పింది... ఇల్లాలిని ఏలుకునే మొగుడు మగ మహారాజే. అతడేం చెప్పినా కాదనకూడదు. ఏం చెప్పినా చేయాలి. ఏదడిగినా సంకోచించకుండా ఇవ్వాలి... అనేది. అలా నడచుకుందామనే ఉన్నా పాడు ఉక్క నా కొంప ముంచుతోంది. అనుక్షణం కోర్కెల కొలిమిలో కాలిపోతున్న ఈ మాయదారి మగడితో వేగేదెలా? ఈ వేసవిని అధిగమించేదెలా? ఏం చేయాలిప్పుడు...''

''అన్నీ సీజన్లనూ అనుభవించాలి వసుధా. ఏ కాలం వాతావరణం ఆ కాలానిది. వర్షం కురుస్తున్న వేళలో వసారాలో కూర్చుని చూరు మీంచి కారుతున్న సన్నటి తుంపరని చూస్తూ, వేడి వేడి పకోడీలో, మిరపకాయ బజ్జీలో తింటూ... ఆ తర్వాత కరువుదీరా కౌగిలించుకోవడంలోని మజా అన్ని కాలాల్లోనూ రమ్మంటే రాదు కదా! అలాగే, నిన్ను నేను, నన్ను నీవు దుప్పటిలాగ కప్పుకుని ఆలింగనంలోని నులి వెచ్చదనం అనుభవించాలంటే ఎప్పుడూ చలికాలం ఉండదు కదా! ఆ సీజన్, ఈ సీజనంటూ రీజన్ చెప్పకుండా ఏ సీజన్‌లో అందాన్నీ, ఆనందాన్ని ఆ సీజన్‌లో అందుకోవడమే జీవితం'' నచ్చ చెప్పడానికి ప్రయత్నించాడు శ్రీధర్.

అతని మాటలు శ్రద్ధగా వింటూనే నుదుటికి పట్టిన చెమటను చీరకొంగుతో తుడుచుకుంటోంది వసుధ. వసుధను అలా చూస్తుంటే ఎంతో ముచ్చటేసింది. చెదిరిన ముంగురులు, కాటుకలు, నుదురంతా పరచుకున్న కుంకుమతో ఎంతో ముద్దొస్తోందామె. ఆ తర్వాత అదే చీరకొంగుతో గాలి ఆడేలా బలంగా విసురుకోవడం ప్రారంభించింది వసుధ.

అది చూసి శ్రీధర్ అన్నాడు – ''పైట కొంగు వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో?''

''అవునా?'' అన్నట్లు చూసింది వసుధ భర్త వేపు.

''అవును... ఆడవారికి పైటకొంగు శ్రీరామ రక్ష. ఎండొస్తే అది నీడవుతుంది. వానొస్తే గొడుగవుతుంది. ఆపుకోలేని భావోద్వేగంతో కళ్లు చెమరిస్తే తుడిచేందుకు జేబురుమాలవుతుంది.... వంటింటి పనిలో చీరకొంగే ఆసరా. చాలా... ఇంకా చెప్పాలా?'' అన్నాడు కొంటెగా.

''అయ్యో రామా! అసలు సంగతే మరచిపోయాను. ఓ చక్కని ఐడియా వచ్చింది. ఇలా రండి...'' అంటూ భర్త చేతిని పట్టుకుని ముందుకు నడిచింది వసుధ.

''ఏయ్, ఎక్కడికి?'' అడిగాడు శ్రీధర్.

''వేసవి దరిచేరలేని చోటికి. ఎప్పుడూ వర్షం కురిసే చిరపుంజికి...'' అంటూనే ''అమ్మమ్మా! థాంక్స్'' అని అరిచింది వసుధ.

అరక్షణం తర్వాత–

బాత్‌రూంలో షవర్ విప్పేసింది వసుధ. భర్త చేతిని విడవకుండా... అతను కట్టిన లుంగీని విప్పే అవకాశమివ్వకుండా ఆ షవర్ కిందకి తీసుకెళ్లింది తనతోపాటు. జలజలా వర్షం కురుస్తున్నట్లు నీళ్లు పడుతున్నాయి. ఆ ఉక్కబోతలో, చెమటతో తడిసి చిత్తడిచిత్తడిగా మారిన శరీరానికి చల్లదనాన్ని చేకూరుస్తూ అంతెత్తునుంచి కుండపోతగా పడుతోంది షవర్ నుంచి నీరు.

''తిరుపతి వెళ్లినప్పుడు పాప నాశనం ప్రాంతంలో కొండల జల కింద తడిసి ముద్దయినట్లు లేదా?'' అడిగింది వసుధ.

శ్రీధర్ మాట్లాడలేదు. ఆమెను చూస్తున్నాడు. కట్టుకున్న తెల్లచీర తడిసి ఒంటికి అతుక్కుపో

యింది వెన్నెల పూతలా. స్థానభ్రంశమైన పయ్యెద రెండు శిఖరాల మధ్య నుంచి పారుతున్న నది పాయలా గోచరించింది. నల్ల జాకెట్ పారదర్శకంగా మారగా ఎగిసిపడే పరువాలను ఒడుపుగా పట్టి బంధించిన 'బ్రా' కనికట్టు చేస్తోంది.

అందుకే కాబోలు స్త్రీని ప్రకృతితో పోల్చారను కున్నాడు శ్రీధర్. ప్రకృతిని ఎప్పుడు చూసినా ఏదో నూతనత్వంతో కళ్లు చెదరగొడుతూనే ఉంటుంది. కొత్త కొత్త అందాలను ఎప్పటికప్పుడు ప్రోది చేసుకుని ఉత్తేజాన్ని కలిగిస్తూనే ఉంటుంది. వసుధ అంతే! ఆరు నెలలుగా ఆమెని అనేక అందాల్లో చూస్తూనే ఉన్నాడు. అయినా... ఎప్పుడూ అవి కొత్తగానే, ఇంతకు ముందు చూడనట్లుగానే భాసిల్లుతున్నాయి. షవర్ నుంచి జాలువారుతున్న ఒక్కో నీటి చుక్క ఒక్కో చోట చేరి ఒక్కో నగగా మారి ఉన్న అందాలకు మరిన్ని అందాలను సమకూరుస్తున్న దృశ్యం మరింత శోభాయమానంగా ఉంది.

శిరసు మీంచి, నుదుటి మీదుగా జాలువారుతున్న నీటి చుక్కలు విద్యుత్ కాంతిలో మెరుపులు గుమ్మరిస్తూ నడుం ఒంపులో చతికిల పడి నీటి వడ్డాణంలా మారుతున్నాయి. చీర కుచ్చెళ్లు తడిసి నీరు గారుతుంటే... 'వేడేమీ చేయగలదు... వయసుండగా...' అనిపించింది శ్రీధర్‌కి ఆ క్షణంలో.

ఎన్నో ఆశ్చర్యాలు, ఎన్నో విడ్డూరాలు, ఎన్నో అద్భుతాలు, ఎన్నో సౌందర్యాలను మూట గట్టుకున్న ఆమె మేను అతన్ని చూపు తిప్పుకోలేని విధంగా కట్టి పడేసింది. సరిగంగ స్నానాలు చేస్తూనే వంటిపై ఉన్న ఒక్కో వస్త్రాన్ని సన్యసిస్తూ 'స్ట్రిప్ టీజ్' చేసారిద్దరూ.

ఆ తర్వాత–

ఎవరెవరో తెలీని ఏకత్వం సిద్ధించిందక్కడ. అజంతా గుహల్లో కొలువుదీరిన ఒకానొక సరస సౌందర్య శిల్పం సాక్షాత్కరించిందక్కడ. 'అర్ధనారీశ్వరతత్వం' కొత్తర్థం చెప్పిందక్కడ. అంతే!

''మీరెప్పుడైనా విశాఖ వెళ్లారా?'' అడిగింది వసుధ.

''ఒక్కసారి కాబోలు కాలేజీవాళ్లు ఎక్స్‌కర్షన్‌కి తీసుకెడితే వెళ్లాను. ఆ తర్వాతెప్పుడూ వెళ్లే అవకాశమే చిక్కలేదు...'' చెప్పాడు శ్రీధర్.

''నేనూ అంతే! ఒకసారి మండే ఎండల్లో విశాఖకి వెళ్లాం. అప్పుడే సాయం సమయాన సాగర తీరానికి చేరుకున్నాం. ఇసుక తిన్నెల్లో పాద ముద్రల్ని వదుల్తూ మనం నడిచే నడక ఎంత బాగుంటుందో? అతిథులొచ్చారనే సంబరంతో కాబోలు సాగరుడు అంతెత్తున ఎగిసిపడే అలల చేతుల్తో స్వాగతిస్తాడు. దరికి చేరినవారి పాదాలను చల్లటి నీటితో అభిషేకిస్తాడు. అంతెందుకు జోరుగా వీచే నీటితో తడిసిన గాలి మేనిని తాకితే కలిగే అనుభూతే వేరు. వేసవంతా అక్కడే ఉండిపోవాలనిపిస్తుంది. సాయంత్రం వరకూ సూరీడు అగ్నివర్షం కురిపించినా... సాయంత్రమయ్యేసరికి సముద్రుడు చల్లదనంతో మేనికి లేపనం రాస్తాడు...'' భావేద్వేగంతో చెప్పింది వసుధ.

వింటున్నాడు శ్రీధర్.

''విశాఖ వెళ్లకుండానే మన గదిలోనే మనం చిన్న సముద్రాన్ని ఏర్పాటు చేసుకుందామండీ'' అంది వసుధ.

''మన ఇంట్లో సముద్రమా?''

''అవును... ఈ వేసవిని, ఈ ఉక్కబోతను అధిగమించేందుకు మనింట్లోనే మనం నీటితో తడిసిన గాలిని ఆస్వాదించొచ్చు...''

''ఎలా?''

''ఆ నీటిలో కాస్తంత నచ్చిన పరిమళాన్ని నింపామా... ఆ సుగంధాన్ని ఇల్లంతా మోసుకొచ్చే చల్లని గాలి చేసే అల్లరి చెప్పనలివి కాదు...''

''ఇంతకీ విషయమేమిటో చెప్పు...'' ఏం చెప్పబోతుందో తెలీని సస్పెన్స్‌ని భరించలేక పోతున్నాడు శ్రీధర్.

''ఈ ఫాన్ గాలి అస్సలు తగలడం లేదు. ఎయిర్ కూలర్ కొనుక్కుందామండీ!'' అడిగింది వసుధ.

రాత్రంతా సరిగంగ స్నానం చేయడం వల్ల కాబోలు ఉదయాన్నుంచి జలుబుతో బాధ పడుతోందామె. అర్ధరాత్రి అన్నేసి గంటలు నానినందు వల్ల కాబోలు శ్రీధర్‌కి ఒళ్లు నలతగా ఉంది.

''ఎయిర్ కూలర్ కొనుక్కున్నామనుకోండి... ఇక ఫాన్ అవసరం ఉండదు. వేసవి కాలంలో సాయం సమయాల్లో సముద్రపు ఒడ్డున ఉన్న ఆనందాన్ని ఈ కూలర్ మనకిస్తుంది. ఏ విశాఖకో, ఏ భీమిలికో వెళ్లనవసరం లేకుండా మన గదిలోనే చిన్ని సముద్రాన్ని ఏర్పాటు చేసుకున్నట్లవు తుంది...'' చెబుతోంది వసుధ.

ఓ ప్రయివేటు కంపెనీలో శ్రీధర్ చిరుద్యోగి. ముప్పయి రోజులు కష్టపడితే వచ్చే జీతంతోనే ఇంటద్దె దగ్గర్నుంచీ అన్నింటినీ సరిచూసుకోవాలి. ఇప్పటికిప్పుడు ఎయిర్ కూలర్ కొనాలంటే మాటలా? మూటలు కావాల్సిందే.

''అలాగే...'' అన్నాడు అప్పటికి.

కౌటిల్యుడి అర్థశాస్త్రం వంట పట్టించుకున్నా, అమర్త్యసేన్ లాంటి ఆర్థిక శాస్త్రవేత్త అందుబాటులో ఉన్నా అప్పటికప్పుడు శ్రీధర్ సమస్య పరిష్కరించడం అసాధ్యం. అప్పు తెచ్చి వచ్చే కొద్దిపాటి జీతం నుంచి నెలనెలా వడ్డీలు తీర్చలేని బాధతో మనశ్శాంతి కోల్పోవడం ఇష్టం లేదతనికి. ఉన్నంతలో సుఖంగా ఉండాలనే తత్వం వంట పట్టించుకున్న వాడతను. ఆ గుణం అతనికి అతని తండ్రి నుంచి సంక్రమించిందనే చెప్పాలి.

అరక్షణం తర్వాత మెరుపులాంటి ఆలోచన వచ్చింది. అంతే!

''ఓకే డన్. ఈ రాత్రికి మనింట్లో విశాఖ సముద్రం ఉంటుంది...'' భార్యకి హామీ ఇచ్చేసాడు శ్రీధర్.

ఉదయాన్నే ఆఫీసుకెళ్లిన శ్రీధర్ మధ్యాహ్నాం సెలవు పెట్టి ఇంటికొచ్చాడు. వస్తూనే భార్యని తయారుచేయించి జనరల్ బజారుకి తీసుకెళ్లాడు. ముంతాజ్ స్మృతి చిహ్నాంగా తాజ్‌మహల్ కట్టిన షాజహాన్‌కైనా బహుశా అంతటి గర్వం ఉండదేమో... శ్రీమతిని షాపులో వదిలి నచ్చిన ఎయిర్ కూలర్‌ని ఎంచుకోమన్నాడు. వసుధ ఒక్కో కూలర్‌ని పరిశీలనగా చూస్తూ సామర్థ్యాన్ని, కలర్‌ని,



## ఫుట్‌బాల్ ప్లేయర్‌గా లేఖా వాషింగ్టన్

**బాలీవుడ్** నటి లేఖా వాషింగ్టన్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా మారబోతోంది. నిజజీవితంలో కాదు...వెండి తెర మీద. హిందీలో రాజీవ్ కందియల్ వాల్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో లేఖ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా నటిస్తోంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'ఈ పాత్ర కోసం చాలా మందిని చూశాం. ఈ పాత్రకు లేఖ సరిగ్గా సరిపోయింది. లేఖ కోసమే ఆ పాత్ర రూపొందిందా? అన్నంతగా ఉంది. సహజంగా ఫుట్‌బాల్ ప్లేయర్ కావడంతో లేఖ తప్పించి ఈ పాత్రకు మరెవ్వరూ న్యాయం చేయలేరని' ఆయన అన్నారు.

ధరనీ సేల్స్ బాయ్ ద్వారా తెలుసుకుంటూ కళ్లలో మెరుపులు మెరుస్తుండగా ఒకసారి, చెక్కిట చేయిచేర్చి మరొకసారి... ఇలా అనేకానేక భంగిమల్లో ఆనందాల్ని, ఆశ్చర్యాల్ని వ్యక్తీకరిస్తూ చివరికి ఓ కూలర్‌ని సెలెక్ట్ చేసింది. ఆమె అలా సలక్షణంగా సెలక్షనంలో మునిగి ఉంటే అర్ధ భాగం కోరిక తీరుస్తున్న దివ్యానుభూతికి లోనైన శ్రీధర్ ఆనందానికి అవధులు లేనవి చెప్పాలి.

బిల్ పే చేసి కూలర్‌ని భద్రంగా ఇంటికి తీసుకొచ్చారు శ్రీధర్, వసుధ.

ఆ సాయంతం వసుధ హడావుడి అంతా ఇంతాకాదు. కొత్త వస్తువు ఇంటికొచ్చిన శుభ సూచకంగా కూలర్‌కి ఇంత పసుపు పూసింది. దైవ సన్నిధిలో అగరుబత్తి వెలిగించి, కొబ్బరికాయ కొట్టి... ఇలాంటి కొత్త వస్తువులు మరిన్ని ఇంటికి రావాలని మొక్కుకుంది. కూలర్ కొన్న ఆనందాన్ని ఇరుగు పొరుగుతో పంచుకుంది. వారిని ఇంటికి పిలిచి కూలర్ చూపించి చేసిన పరమాన్నం తినిపించి అభినందనలు అందుకుంది.

ఆ రాత్రి–

అప్పుడే పెళ్లయి తొలిరాత్రి వచ్చిన అనుభూతిని ఆహ్వానించారు దంపతులిద్దరూ. నీటితో తడిసిన గాలి పరిమళాన్ని వెదజల్లుతుంటే పరవశించిపోయారు. శీతల పవనాలు ఈ వేసవిలోనూ చలిని పెంచితే శరీరాల్ని వేడెక్కించుకునేందుకు ఒకరి నొకరు ఆసరగా నిలిచారు. ఒకర్నొకరు బిగియారా కౌగిలించుకున్నారు. రహస్యాలు లేని శరీర భాగాలన్నింటినీ అప్పుడే పరిచయం చేసుకుంటున్నట్లు కొత్తగా, గమ్మత్తుగా ఫీలవుతూ యుగళ గీతాన్నాలపించారు. ఇక్కడ్నుంచీ హఠాత్తుగా ఎక్కడో ఊటీలో ఎగిరి పడ్డట్లు ఆనంద శిఖరాల అంచులు చూసారు. అయితే–

ఆ ఆనందం ఎంతో కాలం నిలవలేదు.

మర్నాడు ఉదయాన్నే పాల వాడికన్నా ముందొచ్చిన లగ్జరీ బస్సులో వచ్చి శ్రీధర్ ఇంటి కాలింగ్ బజ్జర్ మోగించింది వాసంతి, శ్రీధర్ చెల్లెలు. పాలవాడనుకుని తలుపు తీసిన వసుధ గడప తొక్కి వచ్చిన వాసంతిని సాదరంగా లోనికి ఆహ్వానించింది. చేతిలో నెలల పసిబిడ్డతో వచ్చిన వాసంతి చుట్టపు చూపుగా వచ్చినట్లు చెప్పుకుంది. శ్రీధర్ లేచి చెల్లెల్ని పలకరించాడు. బావగారి యోగక్షేమాలడిగాడు. లోనికి వచ్చిన వాసంతి ఎయిర్ కూలర్‌ని చూసి వివరాలడిగింది.

ఓ రెండ్రోజుల తర్వాత వెడుతూ అన్న శ్రీధర్‌తో అంది వాసవతి – ''ఈ పసిబిడ్డ ఇక్కడున్న ఈ రెండ్రోజులూ కూలర్‌కి అలవాటు పడ్డాడు.

నీకు తెలుసుగా గుంటూరు ఎండల సంగతి. ఒకటే ఉక్కపోత. ఉండలేక పోతున్నామనుకో. అందులో ఈ పసిగుడ్డు ఈ ఎండలకు ఎలా వేగుతాడోనని భయాందోళనలు చెందుతున్నాం నేనూ, మీ బావగారునూ, ఇలా అడుగుతున్నానని ఏమనుకోకు అన్నయ్యా! నీకేం మగ మహారాజువి. ఉద్యోగం చేసుకుంటున్న వాడివి. ఈ కూలర్ ఇస్తే ఊహించకుండా వచ్చిన ఈ కానుకను చూసి నీ బావగారెంతో మురిసిపోతారు. అన్న ఇంటికెళ్లి ఉత్తి చేతుల్తో తిరిగి రాలేదని ఎంతగానో సంతోషిస్తారు. అంతే కాదు.... ఈ పసిగుడ్డుకు మామయ్యగా నీవిచ్చిన కానుక ఇదని నేనే ఊరువాడా చెప్పుకుని మురిసిపోతాను... ఏమంటావ్, వదినా?''

వసుధ ఏముంటుంది? అది తన పరిధిలో లేని వ్యవహారమని ఆమెకు తెలుసు కదా? అంతే కాదు. ఆడపడుచు అర్ధ మొగుడని ఎవరో చెప్పగా విందామె.

శ్రీధర్ 'నో' చెప్పలేక పోయాడు.

అరగంట తర్వాత శ్రీధర్ ఒంటరిగా కూర్చుని భార్య చూడకుండా తన ఉంగరం వేలుని చూసుకుంటున్నాడు. అత్తింటి వారెంతో ప్రేమగా పెళ్లిలో పెట్టిన ఉంగరం ఇరవై నాలుగ్గంటల ముందు వరకూ ఆ వేలికి ఉందనడానికి గుర్తుగా ఉంగరం ఉన్నంత మేర ఇప్పుడు మచ్చ ఉంది.

''ఉంగరం పోయి కూలరొచ్చె ఢాం.... ఢాం... ఢాం

కూలర్ పోయే... ఉంగర పోయే ఢాం.... ఢాం... ఢాం...''

అంతటి దిగులులోనూ అతని పెదవులపై చిరుదరహాసం.

''మరేం బాధపడకండి. మరో ఎయిర్ కూలర్ కొందాం...'' వసుధ మాటలు విని వెనక్కి తిరిగి చూశాడు శ్రీధర్.

అతడిని ఓదార్చుతున్నట్లు దగ్గరకు తీసుకుంది వసుధ. తర్వాత నెమ్మదిగా అంది– ''బెంగపడకండి. నా వేలికి మీరు పెట్టిన అంగుళీయకం ఉంది...''

ఆ మాటలకు వసుధని మరింత దగ్గరగా తీసుకున్నాడు శ్రీధర్. ఇప్పుడు జ్వలిస్తున్న కోరికలతో కాదు... అర్థం చేసుకున్న ఆలి దొరికిందన్న ఆపుకోలేని భావోద్వేగంతో, ఇప్పుడు ఆమె ముఖంపై చెమట శ్రీగంధమై అతడి చెక్కిలిని తడిగా తాకింది.

☆


చిరునామా:

పివిడిఎస్ ప్రకాష్,

**12-11-297**, వారాసిగూడ,

సికింద్రాబాద్,

సెల్: **9000544160.**


# బికినీలో త్రిషా?

గ్లామర్ హీరోయిన్‌లు దాదాపు అందరూ బికినీలలో తమ తమ అభిమానులకు కనువిందు చేసినా త్రిషా మాత్రం ఇంత వరకూ ఆ సాహసం చేయలేకపోయింది. చాలా మంది నిర్మాతలు ఆమెను బికినీలో చూపించాలని ఉత్సాహపడినా ఆమె అంగీకరించకపోవడంతో వారంతా నిరుత్సాహానికి గురయ్యారు. అయితే ఇటీవల త్రిషా బికినీలో నటిస్తోందనే వార్తలు వచ్చాయి. దీనిపై ఆమెను కొందరు ప్రశ్నించగా ఆ వార్తలను కొట్టి పారేయలేదు కానీ, బికినీలో నటించడం తనకు ఇష్టం లేదంటూ తప్పించుకుంది. బికినీలో నటిస్తోన్న వారి సంగతి ఏమిటని? ప్రశ్నించగా అది వారి సొంత నిర్ణయమని, దాని మీద కామెంట్ చేయనని అంది. అంతే తప్ప తాను బికినీలో నటించబోతున్నానన్న వార్తలను ఖండించలేదు.

